సాహిత్య విజ్ఞాన వేదిక

ఆధ్యాత్మికాచార్యుని అన్వేషణ

కంచిమీదుగా నా అరుణాచల యాత్ర



నేను టిఫిన్ తీసుకుంటున్నాను. ఏని క్షుడ్రాడు వచ్చి ఎవరో చూడట్నానికి వచ్చారని తెలియచేశాడు. బిస్కెట్లూ, టీ, ముందున్నాయి. ఈ వ్యక్తి ఎవరా అన్న ఉత్సుకత కలిగింది.

ఈ వచ్చినవారు ముద్రపేర్పు రచయిత వేంకటరమణ. పరిచయ పత్రాలెన్నో నా మాట్‌కేస్‌లో అడుగున భద్రంగా ఉన్నాయి. కాని వాటిని ఉపయోగించుకోవాలన్న ఆసక్తి నాకేమాత్రమూ లేకపోయింది. ఈ పరిచయ పత్రాలన్నీ నాతో అణగిమణగి ఉన్న విచిత్రమైన అసక్తికి ప్రతిఫలంగా చేరినవే. ఇందులో ఒక్క పరిచయ పత్రాన్ని మాత్రం బొంబాయిలో ఉపయోగించాను. నాలోని ఆర్తి అక్కడే ప్రారంభమైంది. ఇంకొక్క పరిచయ లేఖను మద్రాసులో ఉపయోగపరచ వలసి వచ్చింది. కేవలం ఇది పరిచయ లేఖ మాత్రమేకాకుండా, వ్యక్తిగత విషయాలు కూడా, కొన్ని అందులో వివరిస్తే అది ఉద్దేశింప బడిందో వారికి సంబంధించి,వున్నాయి కనుక, ఆ లేఖ వ్యక్తికి వెంటనే చేర్చవలసి వచ్చింది. ఈ లేఖే వేంకటరమణిని నా గుమ్మం ముందుకు తీసికొని వచ్చింది.

వేంకట రమణి మద్రాసు యూనివర్సిటీ సెనెట్ మెంబరు. అయితే ఇంతకన్నా, ప్రతిభవంతుడైన రచయితగా, అందునా పల్లె జీవితాన్ని గొప్పగా వర్ణించగల కథకుడుగా,నవలా రచయితగా బాగా ప్రసిద్ధుడు.

రవీంద్రనాథ టాగూర్‌వంటి మహాకవి చేతను, హాల్డెన్ దొరవారి వంటి ప్రతిభవంతులచేతను మెప్పుపడినవాడు వేంకట రమణి. వేంకట రమణి వచనం అందమైన లూపకాలతో నిండి వుంటుంది. ఆయన కథలన్నీ నిరాడ్డతములైన పల్లె పట్టులను,అక్కడి విషాద వాతావరణాన్ని కళ్ళకు కట్టేట్లు వర్ణిస్తాయి.

ఇట్టి ఉభయులకూ ఆసక్తి కరమైన ప్రసక్తి వచ్చేస్థితి కలిగింది. అనేకానేక విషయాలనుగూర్చి పరస్పరం ముచ్చటించుకున్న తరువాత నేను ఏ ఉద్దేశంతో, ఏఆర్థితో లూ దేశంలో అడుగుపెట్టానో అనికి చెప్పకోవాలనిపించింది. ఎంతో ఆసక్తితోను, నిండు మైన మనస్సుతోనూ, లూ దేశంలో సుహృదయులైన యోగి పుంగవులు, అదీన్నీ తమ్ము మహాత్మ్యాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించగలవారు వున్నారా ఘనుడు?' అని ప్రశ్నించాను. అంతే కాదు, బూడిదపూసుకున్న సన్యాసులు కాని, మాయ మంత్రాల పకీరులు కాని, నా అన్వేషణకక్కరలేను, అని కూడా స్పష్టంచేశాను, హెచ్చరికగా.

కొంచెంగా తలవాల్చి, అడ్డంగా తిప్పాడు వేంకటరమణి. "ఆ కాలం ఎప్పుడో గడిచిపోయింది. ప్రస్తుతం లూ దేశంలో కూడా ఎట్టి మహా యోగీశ్వరులను దర్శించడం దుర్లభం. ఈ దేశీయులకే ఇట్టి ప్రయత్నం బహుధా దుష్కరం. అటువంటిది మీ వంటి పాశ్చాత్యులకు సిద్ధిస్తుందా?"

"అయితే ఆ యోగం నాకు పట్టడం అసంభావ్యమే నంటారా?

"ఏవిధా ఎవరు చెప్పగలరు. మీరు అదృష్టవంతులైతే పుణ్య పరిపాకం వలన మీ కోరికను సిద్ధింపచేసుకోగలరేమో"

హటాత్తుగా ఇలా ప్రశ్నించాను ఏదో ప్రేరణ కలిగి.

"ఉత్తరార్థాన్నుడు ప్రాంతంలో కొండమీద నివసిస్తున్న మహాత్ముణ్ణి గూర్చి మీకు వినికి ఏమైనా వుందా?"

ఆయన తెలివన్నట్లు తలవూసారు.

ఆ తరువాత ఏవో సాహిత్య విషయాలపైకి మళ్ళింది ప్రసక్తన.

సిగరెట్ అందించబోయాను. మర్యాదగా తనకలవాటు లేదని ఆయనగారు తీసుకోలేదు. నేను సిగరెట్ ముట్టించి తృప్తిగా పొగ పీలుస్తుండగా వెంకటరమణి అంతరించిపోతున్న హిందూధర్మాన్ని గూర్చి, ప్రాచీన ధర్మంలోని నైపిష్ట్యాన్ని గూర్చి ఉద్వేగ హృదయతో వివరిస్తున్నాడు. నిరాడంబరమైన జీవనమూ, పరోపకార పరాయణత్వం నిండుగా నిబ్బరంగా బ్రతకటం, ఆధ్యాత్మిక ప్రవృత్తి మొదలైన మహాదర్శాలను గూర్చి ఆయన ప్రస్తావించారు. ఈ కాలానికి హిందూ సంస్కృతి నాగరికమైన పోకడమే కాకుండా, అంతూ వంతూ లేకుండా పెరిగిపోతున్న దుష్ట విషయాలను తలచుకొని కూడా ఆయన కటకట పడ్డారు. ముఖ్యంగా యీదేశంలో చదువుక్కున్న గ్రామాలూ, మురికివాడలతో, కృత్రిమ విలువల కాలవాలమై పోతున్న నగర జీవిత వ్యామోహానికి బలియై, తమ ఔన్నత్యాన్నీ శోభనూ పోగొట్టుకోరాదన్న తపనతో ఆయన మాటల్లో వ్యక్తమౌతున్నది. అపారమైన పారిశ్రామికీకరణంవలన పాశ్చాత్య దేశప్రగతి ఎలా పరిణమించింది ఆయన మనసులో మెదలుతున్నట్లున్నది. అందువల్లనే ఆయన మనసు స్వసంస్కృతికి కలగబోయే విపద్దశనుగూర్చి ఆందోళన చెందుతున్నది. వేంకటరమణి దక్షిణ దేశంలో ప్రాచీనమైన ఒక పల్లెలో సంపన్న కుటుంబంలో జన్మించాడనీ, ప్రస్తుతకాలానికి, దారిద్ర్యంతోనూ, పరిభ్రష్టమై పోతున్న సంస్కృతితోనూ, దుర్దశ ననుభవిస్తున్న గ్రామజీవితాన్ని తలచుకొని చాలా వైక్లవ్యం చెందుతున్నాడనీ తెలుసుకొన్నాను. వాళ్ళకు అనుభూతంకాని సుఖ సంతోషాలను తాను అనుభవించడానికి ఎంతమాత్రం యిష్టపడడని ఆతని మాటలలో స్పష్టపడుతున్నది. అతణ్ణి బాగా అర్థం చేసుకోడానికి అతడు చెప్పుతున్న విషయాల నన్నిటినీ శ్రద్ధగా ఆలకించాను. వేంకటరమణి తరువాత వెళ్ళిపోవటానికి లేచాడు. ఒక్క నలచగా, పొడుగ్గా వున్న ఆతడి ఆకృతి క్రమంగా లోడ్డునిగాద కనువరుగైంది.

మరుసటిరోజు ఉదయం, అప్రయత్నితంగా, అత్యాశ్చర్య కరంగా వేంకటరమణి దర్శనం నాకు లభించింది. ఒకవేళ అప్పటికే నేను ఈ ప్రదేశాన్ని విడిచివుంటానేమో నన్న ఆందోళనతోకాబోలు, హడావుడిగా వచ్చాడు వేంకటరమణి.

నన్నుచూసి నవ్వుతూ పీల్చుకొన్న తరువాత "నా పరమగురువు వెంగళ్‌పట్‌లో ఒకరోజు విడిది చేస్తున్నట్లుగా రాత్రి నాకు వర్తమానం అందింది" అన్నారు వేంకటరమణి ఒక్కగుక్కలో. తరువాత ఉచ్ఛ్వాస నిశ్వాసాలను క్రమబద్ధంచేసి "కుంభకోణంలో నివసిస్తున్న పరమాచార్యుల శ్రీ శంకరాచార్యస్వామివారే దక్షిణ భారతవనికంతకూ ఆధ్యాత్మికాచార్యులు. లక్షలాది జనులాయనను భగవదంశగా ఆరాధిస్తారు. ఆ స్వామి కృపా కటాక్షం నాకు లభించింది. ఆయన ఆశీర్వాదబలం నాకున్నది. నా ఆ వార్య వర్యు లాయనే. నిన్న మీ రడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పుకుండా నిగ్రహించుకున్నాను నేను. ఇప్పుడు చెప్పుతున్నాను. మా దృష్టికి పరమభక్తి ఆ మహానుభావుడు. అయితే ఆయనగారు యోగీంద్రులేకాబోలు. ఆయన దక్షిణ భారతంలో కెదివ్యజ్యోతి. అచ్చమైన ఋషి. ఆధ్యాత్మికజ్ఞాన స్వరూపులు. నవకాలీన స్థితిగతులనుబట్టి బాగా ఆకళింపు చేసుకొన్నవారు. వివిధములైన ఆధ్యాత్మిక పథములను తెలిసిన వారుకాబట్టి, ఆ మహానుభావుణ్ణి అడగితే, మీరు దర్శించగోరే నిజమైన యోగి పుంగవునిఉనికి, మనం తెలుసుకోవచ్చుగదా! ఈ మహానుభావుడు యీపల్లె దేశమూ సగరాలు, జనపదాలూ, విస్తారంగా పర్యటించారు. కనుక మీరు ఉత్కంఠ చూపుతున్న విషయంగూర్చి వారికి తెలియవచ్చు. వీరు ఎక్కడ కలుసామో నా, పాదకులు, సత్పుణులూ, తమ భక్తి ప్రపత్తులను వెల్లడించటానికి వీరివద్దచేరుతూ వుంటారు. కాబట్టి మీ అర్తిని, వారు తీర్చగలరు. వారిని దర్శించేందుకు మీకు కుతూహలంలేదా?"

"మీరు నాపై చాలా దయచూపుతున్నారన్నమాట. అదేనిటలా అంటున్నారు. తప్పుకుండా నేను వారిని దర్శిస్తాను. తెంగల్పట్టు ఇక్కడి కెంతదూరమేనిటి?"

"ముప్పయి అయిదుమైళ్ళు మాత్రమే. కానిఅక్కడి మీరుకోరుచెంచేసేపు నేనివుండాలి".

"తప్పుకుండా వెళదాం"

"అయితేఇదా కోక సందేహం కనుగుతున్నది స్వామివారు మీకు దర్శన భాగ్యం అనుగ్రహిస్తారా? అని! అయినా నేను చేయదగిన ప్రయత్నమంతా చేసిచూస్తాను. కాని ..."

"నేను యూరోపియన్‌ను. కానివ్వండి. నే నర్థంచేసుకొన్నాను."

"ఆకాశంగానికి మీరు సర్వదా సంసిద్ధులుగా వుండాలి.' అన్నారు వేంకటరమణి, వ్యగ్రమైన స్వరంతో.

"ఫరవ లేదు. వెళదాంరండి."

లఘువుగా భోజనంచేసి వెంగల్పట్టుకు బయలుదేరాం. దారిలో అంతా స్వామివారిని గూర్చి, మిత్రుణ్ణి ఎన్నెన్ని ప్రశ్నలో అడిగాను. ఎన్నో ఆసక్తిని కనపరిచాను. ఆధ్యాత్మవాద, ఆహారవిహారాలలోనూ, శరీరవ్యాయామ విషయాలలోనూ. అచ్చమైన సన్యాసులనీ అయితే, పరంపరా గతంగా వస్తున్న సంప్రదాయాన్ని బట్టి, ఎక్కువారు అనుసరించ వలసిన మర్యాదలనుబట్టీ, పాలకీలోనే సంచారం జరపవలసి వుంటుంది. ఆయన వెనుక మహావిందరంభంతో పనుగులూ, ఒంటెలూ, గుర్రాలూ, కత్తులూ, కటారులూ, నేదడండితులూ, కిష్యకోటీ,

(మిగతా 8 వ పేజీలో)

'కైసేత' చిత్రకారుడు : బి. యన్. స్వామి (శ్రీకాకుళం)

విజ్ఞానశాస్త్రంలో ధ్రువతారలు :

సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్

శ్రీ పోరంకి దక్షిణామూర్తి
శ్రీ డి.వి ఆర్. భాస్కరశాస్త్రి

ఈ రోజుల్లో ఏదీ ఒక రూపంలో పెన్సిలిన్‌నుండు వాడనివాళ్ళు అరుదు. ఆ పేరు వినని వాళ్ళు ఇంకా తక్కువ. ఎవరు వాళ్లికి అంతగా పరిచితమైన "పెన్సిలిన్"ను కనిపెట్టింది సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ అనే శాస్త్రవేత్త.

"కొత్త విషయాలు కనుక్కోవాలంటే నువ్వు పంచి పనివాడివై వుండాలి. నీ విద్యలో నువ్వు ప్రవీణుడవై వుండాలి" అంటారు. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ పెన్సిలిన్ కనుక్కొన్నాడంటే, అయన పంచి పనివాడే కాదు, ఆ పనిలో ఆరితేరినవాడు కూడా. అయితే తన విజయానికి కారణం ప్రతిభాసంపత్తి అని ఎప్పుడూ చెప్పుకోలేదు. నమ్రతపూర్వకంగా, తన అదృష్టవంతుణ్ణే అని మాత్రమే అంటూ డాయన. పెన్సిలిన్ కనుక్కొన్న తొలి దశలో, కొంత అదృష్టం కలిసివచ్చి వుండొచ్చుగాని, ఫ్లెమింగ్‌కి అదేమీ అసహ్యం కాదు.

అలెగ్జాండర్ ఫ్లెమింగ్ 1881 లో ఆగస్టు 6వ స్కాట్లండులో జన్మించాడు. తండ్రి పేరు హగ్ ఫ్లెమింగ్. ఏడుమందు గురు సంతానంలో అలెగ్జాండర్ కడపటివాడు. ఏడోయేరు అతని తండ్రి గతించారు. అయినా తల్లి చాల జాగ్రత్త కలిది. తన సంతానం అందరినీ కాక, వరిత సంతానాన్ని కూడా ప్రేమతో పెంచింది. వాళ్ళు కూడా అమె అంటే భయభక్తులతో మెలగారు.

ఏడేళ్ళు వచ్చేసరికల్లా దగ్గర్లోవున్న లారాస్ పబ్లిక్ స్కూల్లో చదివాడు ఫ్లెమింగ్. తరవాత (బ్రదర్ స్కూళ్ళకు వెళ్ళారు, అన్న గారితో కలసి చదివాడు. స్కూళ్ళకు మీటరు దూరం అంటే నాలుగువేళ్ళ కొండదారి వెంబడి పోవాలి. వీలుంటే, దారిలో ఫ్లెమింగుకు ప్రకృతి పరిశీలనకు కాస్తంసేపు అవకాశం దొరికింది. మరుసటివాడు పెద్దవాడం వల్ల సన్నివేశపరికల్లా అలెగ్జాండర్, కల్నర్నల్ ఎకాడమీలో చేరాడు.

తెలివిగల తరవాత, తన అన్నగార్లు జాన్, రాబర్ట్‌లతో బాటు, పెద్దన్నగారు థామస్ గారి ఇంటికి వెళ్ళాడు. థామస్ లండన్‌లో అకౌంట్లుగా పనిచేస్తున్నాడు. జాన్, రాబర్ట్‌లు కళ్లజోళ్ళ వ్యాపారం ప్రారంభించారు. ఆ వ్యాపారం క్రమక్రమంగా ఎంతగానో వృద్ధి చెందింది. నేటికి కూడా కటకాలకు సంబంధించిన ఆ ప్రయోగశాలా, పరిశ్రమనూ ఫ్లెమింగ్ కుటుంబానివే.

కుటుంబం ఆర్థిక స్థితిగతులు ఫలాగా లేక పోవడంతో అలెగ్జాండరు బడికివెళ్ళడమే, ఒడలు కందుకోవలసి వచ్చింది. అయితే అదృష్టంలోనే, అంటే 1901లో అని కష్టాలు గట్టెక్కాయి. దూరపు బంధువులలో ఒకటి సంక్రమించింది. తక్కిణంలో అలెగ్జాండర్ మళ్ళీ పుస్తకాలు పైకితీశాడు. పైకి వస్తాం చదువుకోడానికి నిశ్చయించాడు.

పోడల కంపెనీలో పనిచేసే లో[illegible] జాన్, రాబర్ట్‌లతో కలసి లండన్‌లో స్థిరపడ్డ సోదరుణ్ణి అలెగ్జాండరు వాటిని వాసనం చేయగలుగుతున్నాయి. రక్తంలోని ద్రవభాగం సూక్ష్మజీవులకు ఆటపంటవాళ్ళు కలిగించే రక్త ధర్మానికి అప్పనాన్ అని రైట్ పేరు పెట్టాడు.

రైట్ ఈ విషయాన్ని కనుక్కోనటంతో పరకూ వైద్యులు రోగిని తాకి, పుట్టలు స్పందనం విని, పూసరేకులు, పరీక్షించి రోగ నిర్ణయం చేసేవారు. ఇప్పుడు సూక్ష్మదర్శిని సుపయోగించి రక్త పరీక్ష మొదలు పెట్టారు. రోగి రక్తం ఆప్సనిక్ శక్తిని సూక్ష్మదర్శిలో నిర్ణయించి, ఆరోగ్యకరంకాని రక్తంలో పెరుగుదల మొదలుపెట్టారు. దీన్నిబట్టి రోగి రక్తంలోని తెల్లకణాల శక్తి సామర్థ్యాలు ఎట్లా వున్నాయో తెలుసుకో వచ్చు. ఒకవేళ రక్తమూ, తెల్లకణాలూ, సూక్ష్మజీవులను నాశనం చేయటకు పిలుచుటం రక్తంలోకి వచ్చేస్తే ఎక్కిస్తారు. వాక్సిన్ వల్ల 'ప్రతిమోలు' రోగి శరీరంలో ఏయా రకం సూక్ష్మజీవులు నాశనం చేయడానికి తోడ్పడగలవు.

రైట్ చేసిన ఈ ప్రతిపాదన వల్ల సూక్ష్మజీవుల చేత సంక్రమించే రోగాలను రూపుమాపవచ్చు. తన ప్రతిపాదనకు సంబంధించిన పరిశోధనలలో ఫ్లెమింగ్ ప్రతిభ, దీక్ష అపార మర్యాలు రైట్‌కు. సూక్ష్మజీవ శాస్త్రజ్ఞుల సహాయాలు వైద్యుల లాగే అస్త్రమే రోగులకు స్వస్థం చేస్తూ ఉండా లన్నాడు రైట్ అనేవారాత్రలు ప్రయోగశాలలోనూ, ఆస్పత్రులలోనూ అని ఇవి కృషి చేయడం వల్లనే గొప్ప గొప్ప ఆవిష్కరణలు జరిగినయి కదా !

ఈ పరిశోధనలు చేసే రోజులలో అలె

(మిగతా 7 వ పేజీలో)

గోమాత-తిరుమల శిల్పం

ఫొటో : ఎ. వి. జి. కృష్ణారావు, నెల్లూరు.

వ్యంగ్యరచన :

అభినవకవిత

శ్రీ వి. వి. యల్. నరసింహారావు

అవును! కొన్నాళ్ళుగా అదే నవలుంగార్చి ఆలోచిస్తున్నాను. సరిగా "దాన్ని గూర్చే ప్రసంగించవలసిం"దనివచ్చింది—చిత్రంగాఆకాశవాణి పిలుపు. ఇటీవల వచ్చిన కొన్ని తెలుగుకావ్యాలను మళ్ళా పరిశీలించటం మొదలెట్టేసు.ఉన్నట్టుండి ఒకనాడు కలం కాగితం చేత పుచ్చుకున్నాను. చుక్క తెగి పడ్డట్టు వాలాడు నా శాస్త్రి. వ్యాసం శీర్షిక చూశాడు. మొగం చిట్లించి "పెద్ద ఇబ్బందిలో పడ్డావే!"అన్నాడు. "అదే" నన్నాను. "అసూ...ఇటీవల తెలుగులో కావ్యం అని చెప్పతగింది ఏమి వచ్చిందా?" అని ఆలోచిస్తూనా" నన్నాడు. నా శాస్త్రి రీతి నా కేమీ కొత్తకాదు. నేను కోపం తెచ్చుకోను.

వందలకొలది ఆధునిక కావ్య సుందరులు నా ముందుఅందమైన జాకెట్టుతో రెపరెపలాడుతుంటే సాభిప్రాయంగా చూచాను. కొంగొత్త రామాయణ, భారతాలు, నిర్విచనభారత భాగవతాలు, అటు మహాత్మాకథ, ఇటు ఆంధ్ర పురాణం, అటు కంబ రామాయణం, ఇటు 'కన్నడ గీతాలు' అటు 'భువన ఘోష' ఇటు 'అమృతం కురిసినరాత్రి' అటు 'సుమాంజలి' ఇటు 'అడవి పూలు' అటు 'స్వాతన్త్రిని' ఇటు 'వీరికలు', అటు 'ఆనందభిక్షువు' ఇటు 'ఉన్మాది' అటు 'ఇయ్యాసు' 'రుబా యతులు' ఇటు 'గాలిబ్ గీతాలు', అటు సినిమా పాటలు ఇటు పత్రికా రచనలు—ఇన్ని రచనలు కొట్టవచ్చినట్లు కళ్ళకు కనిపిస్తుంటే నా శాస్త్రి మొగం చిట్లిస్తాడు దేనికా?" అనుకన్నాను.

శాస్త్రి డొక్కశుద్ధైన ఘటమే. ధన్యాలోకం మొదలు రసగంగాధరంవరకు అతని కంఠా కొట్టినవిందే. చంద్రలోక యాత్రను గూర్చి పక్కని గేయం చూపించు."లోపల కారుడి దృష్టితో రూస్తే నీ గేయం నసేపరా విమర్శకు నిలవదు పా"న్నుంటాడు. శుభవార అని వ్యాసం వ్రాద్దామని కూర్చుంటే శాస్త్రి మూడుల్లాంటి ప్రశ్నలు మొదలెట్టాడు. అతని ప్రశ్నల్లో సుగుణమేమంటే సహజాధారాలు కూడా అతడే చెప్పటం. "కవి అంటే ఎవరు?" "కేవలం ఋషి—వాన్మషి: కురుతేకావ్యమ్", కవుల్లంటే ఎట్లా ఉంటారు? -'దివ్యదృష్టిగల కలిగి ఉంటారు—కవయ: క్రాంత దర్శిన:" కావ్యమంటే ఎట్లా ఉంటుంది?—లోకోత్తర వర్ణనా నిపుణ కవి కర్మకావ్యమ్....."సంచి ఉరవడితో చెప్పుకు పోతున్న తీరణని హటాత్తుగా ఆపాడు శాస్త్రి. కారణం ఏమీ లేదు, మా 'స్పుత్నిక్'' ప్రత్యక్షం కావటమే.'స్పుత్నిక్' అన్నది మా రెండవ మిత్రుని పెట్టు పేరు. పుట్టు పేరు అతడే మర్చిపోయినప్పుడు వాస్తవ మానకెందుకని మేమంతా అతణ్ణి'స్పుత్నిక్' అనే పిలుస్తుంటాము. 'స్పుత్నిక్' చూపులు, ఒక్కో రోజు ఒక్కోతీగా ఉంటాయి. ఈ వేళ అతని ఫాలంలో అభినవ తిలక దీప్తులు గోచరిస్తున్నాయి. బహుశ: శాస్త్రి ఉరవడి నాపటకోసంగానచ్చు. స్పుత్నిక్ మెల్లగామొదలెట్టాడు.

"అన్నా! కవిత్వం అంతరాంతరజ్యోతిస్సీ మల్ని బహిర్గతం చెయ్యాలి, విస్తరించాలి చైతన్య పరిధి.

అన్నీ చల్లనా అద్భుతం కురిసినా అందం, అనందం దాని పరమావధి."ఈ మాటలు పలుకు తున్నప్పుడు స్పుత్నిక్ కన్నులు చెమ్మగిల్లాయి.

"నా అక్షరాలు కష్టిటి జనులలో తడిసే దయాపారావతాలు, నా అక్షరాలు ప్రజా శక్తుల ప్రహిలో విజయ పతాకాలు, నా అక్షరాలువెన్నెలలోఆడుకో నేలందమైనఆడపిల్లలు."

"ఈ పంక్తుల్లో లోకోత్తర వర్ణనా నైపుణ్యం లేదని చెప్పగలవా?" అని ప్రశ్నించాడు స్పుత్నిక్, శాస్త్రిని. "అబ్బే లేదనడం లేదు. కాని ఇంతమంచి భావాన్ని ఇంతకంటే చదువుస్పురదరంగా చెప్పవచ్చునేమో!" అన్నాడు శాస్త్రి. "అదన్నా తమ దృష్టిలో చెడదస్తాం దర్శనంటే ఏమీ మాకు తెలుసు. "అతి కాంత సరితాంతలతి కాంతర సితాంత రతి కాంత రణతాంత సుతసంకాంత"మన్నట్లుగాకేదే" అని నీ వివారం. ఈ శబ్దాలంకార తాకిడులవుతోనే కావ్యసుందరి గూడెర్లోయింది. శబ్ద చమత్కారమే కావాలనుకుంటే నిదిస్తానిను.

"సైసైసైమని సైమని సైమని సైమని
రైరైరైమని రైమని రైమని
సైమని రైమని రైమని సైమని ఖస్సు
ఖస్సురని బుస్సు బుస్సురని
కపలికపలి, కపులురవి యురలి, పగలొలిచి
తొలిచి
పగపిలిచి కలచి, బిగిసిలిచి గెలిచెదవు, గెలిచి

"నమో తమశ్చమూహాంత! నమో భాను మంత! నమో విశ్వకర్మ! నమోబుద్ధ! నమోసిద్ధ! నమో ప్రసిద్ధ! సాధ్య నిసిద్ధ"!—

ఒకవిధంగా నిత్యజీవితసమస్యలు కవిత్వంలోని కెక్కడం మంచిదే! "అజంతా చిత్రాలు గీసిన చేతుల్తో అసభ్యచిత్రాలు గీస్తే ఎవరూ చూడలేరు. ఇలాంటి సందర్భాలు చూచినప్పుడు కాలం కోతిదంటదనిపించటం సహజమే. కాని దాని తోక పొడవెంతో కొలవటానికి పూనుకున్న కవిత్వానికి శాశ్వతత్వం ఎంతవర కుంటుందా? అని నా విచారం. తాత్కాలిక సమస్యలకే అంకితమై పోయిన నేటి కవిత్వం వార్తాపత్రికలకే పరిమితమైపోతే, భావితరాలవారికి మనమందించే కవితా ప్రసాదం ఏ మంటుందో?" అని నా ఆవేదన.

స్పుత్నిక్‌శాస్త్రి ఎంక చురచుర చూచాడు. "శాశ్వతత్వం ముసుగులోనే చాదస్తాన్ని పెంచుతున్నారు. నిత్య సమస్యలలోని నగ్నసత్యాలను నగ్నంగా చెప్పటం మీకు చేతకాదు. అటు చూడు! కాలాన్నాసి కరాలకందని ఎత్తుకు ఎదిగే మానవతా నక్షత్రం మా ఆదర్శం" అంటూ, 'మరణించిన భగవంతుడికి ప్రాణం

మిగతా 7 వ పేజీలో

చంద్రబింబము

వెన్నెల వెన్నలముద్దల
కన్నను రుచిరంబు, తారకాప్రజమునకున్
గన్నుల పండువు, నీకిల
నెన్ని యిడుమలున్న నైన నీ డెవరయ్యా!
ఓషధుల బెంచు చుంటివి
కాషాయాంబరముసం ప్రబాశము గూర్పన్
వేషము మార్తువు నీ జే
లాషత్యం బెవరి కబ్బు లోకమున శశీ!
కళలకు నిధివై జగతిని
గళవిదుల కుత్సువత్సకల్పక మగుచున్
బలుపార్లు వచ్చి బ్రతుకుదు
నిలజను లాహ్లాద ముంద నెవిగెదు చంద్రా
త్రోక్కుడువడి, యణగియు. నీ
యిక్కట్టుల లెప్పికొనక యీదేడు జగా
లొక్కుక్కుమ్మడి నెలయుంచెద
కొక్కుట విస్సార్థనేవ లొనరింతు విలన్!
నీలోకముదరి జేర్చితి
నీలోకుల ప్రేమపోడ నెంత ఘనుడవో,
నీలోపలి యొడిలోపల
గాలూదిన నైన గాని కనలవు చంద్రా!
ఇందరి తొక్కుడు పడినను
నందాలకు బరణి పగుము నలరుము నమృత
స్యందిత్వము నందందును
నిందరి చొడ జూపు చెందు విందూ! విందై.
రాతరి కంధత్వంబును
వాతుల కర్హోయితము నుణంచి, సురలకున్
బ్రాతిగి నమృతాంధస్త్వము
జేతులతో గూర్చుచుండు శీతగభస్తీ!
సంజకు గోకను మూర్చుచు
భంజించుచు లజ్జ సభ్రభామకు భువిలో
మంజులవాణుల నేత్రయు
గాంజలులకు బారగాంబ ఔదువు గాదే!
అలరెద నలరింతువు నీ
విల నున్న సదార్థజాతమెల్లను మరి ప్రా
ణుల నక్షయములకును గనుగొల
కులకును నమృతంబు పోతు కోరికమీరన్.
చంద్రత్వము సార్థక మౌ
నింద్రపదవి నంపినట్టి యింద్రున కైనన్
జంద్రత్వము లభియించెనె?
చంద్రా! యీయిలను నీకు సాటియె యెవరేన్.

— శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి

నా అరుణాచల యాత్ర

(శివ పేజీ తరువాయి)

ప్రయాణంసాగిస్తారు. స్వామి ఎక్కడ అడుగు మోపినా, అయస్కాంతం ఇనుమును ఆకర్షించినట్లుగా, పరిసరప్రదేశాలనుంచి జనులు తండోప తండాలుగా వస్తూగుమిగూడుతారు వారిని పద్ద. ఈ ఎంపోజియంలో అర్చులు, జబ్బు సులూ, చివరకు అర్థాంధులూ, రోగులూ, దీనులూ, కూడా వుంటారు. సందర్శకులు వేలకొద్దీ ద్రవ్యాన్ని ప్రతివారి పాదాలకద నిత్యమూ సమర్పణ చేస్తూవుంటారు. స్వామి వారు వైద్యాగ్య పరమాహాది కనుక లూ ద్రవ్యం వారికెందుకు? కనుక పాత్రులకు పంచిపెడ తారు. దరిద్రులకు ఒదార్పు, విద్యాభివృద్ధికి నినియోగం, జీర్ణదేవాలయోద్ధరణం, సురి మ్మతులు లేక పెడపోతున్న తటాకాదులను బాగుపరచటం, స్వామివారు తమపద్దనేరిన ద్రవ్యంతో నిర్వహిస్తూంటారు. వర్షపాతం మాదనే అధారపడిన నెరువులను, దక్షిణ దేశంలో చాలా చూడవచ్చు. అట్టివాని విషయంలో శ్రీవారు తగిన శ్రద్ధచూపారు. ప్రతివిడిది ఎట్టునా, హిందూ మతంలోని ఉత్కృష్టతను, పారమార్థికభావాలను, జనుల మనస్సులకు హత్తుకునేట్లు స్వామి ఉపన్యా సాలు చెపుతూ, దివ్యప్రబోధంతో జనుల మనస్సులను, హృదయాలను, ఆర్ద్రభావ పరిపూతములుగా చేస్తారు. మామూలుగా స్థానిక దేవాలయంలో ప్రబోధో పన్యాసం యిచ్చిన తరువాత, భక్తులు, అర్చులు సంతయాలతో, వ్యక్తిగతమైన సమస్యలతో తమవద్దకుచేరిన వారందరినీ మన్నించి బోధార్థులూ, సమాధానాలు చెపుతారు.

శంకర భగవత్పాదులు

శంకరభగవత్పాదులనుండి, మనాదిదేవత్వాన్ని వహిస్తున్న పరంపరలో శ్రీవారు ఆరవవారని తెలుసుకున్నాను. ఈ మతాలను గురించీ, ఆచార్యవర్యుల మహిమలనూర్చీ, శక్తి యుక్తులగురించీ, తెలుసుకోవాలనే ఉత్కం ఠతో శంకరభగవత్పాదుల విషయమై కూడా వేంకటరమణి నడిగి అనేక విషయాలు తెలిసి కొన్నాను. రెండువేల సంవత్సరాలక్రితం శంకరభగవత్పాదులు అవతారం పెట్టినారని, పృథమసంయమీంద్రులకోసకు చెందిన, పరమ బ్రహ్మణ్యుడైన, చరిత్రాత్మక పురుషు డాయన అనితెలుసుకున్నాను. శంకరభగవత్పా దులవారు అపారమేధాబలిన సంకర మీమాంసి కుడనీ, అగ్రగణ్యుడనీ చెందిన వేదాంతద్రష్ట అనీ చెప్పవచ్చును. తన కాలానికి హిందూ సభ్యతమంతా, హీనదశను పొందటం, అధ్యాత్మిక సంపద అంతా అస్తమిస్తు కావటం, గమనించి పునరుద్ధరణకు పూనుకున్నాడు. ఆయన కారణజన్ముడు. ఒక మహోన్నతమానవుని కర్త అని అనిపించడంనిత్యమే అష్టోత్తర వర్ష ప్రాయంనుంచే అసేతుశీతాచలం పాదచారియై పర్యటించాడు. కుతర్కాలను, వితండ వాద అను ఖండిస్తూ, కుహనామతాలను, భంజిస్తూ, రాన బదరీవాక్‌లోను; తూర్పున పూరీలోను తన మతాన్ని పరిహతుకంగా ప్రతిపాదిస్తూ, అనుయాయుల నెందరినో చేర్చుకున్నాడు.

ఆయన ఎంతకుళాగ్రణుడ్డంటే, ఆయ నతో తలపడిన వారిలో ఏ ఒక్కరూ ఆయన ముందుతలయెత్తలేకపోయేవారుశంకరభగవత్పా దులవారు తమ జీవితకాలంలోనే దేవాంశ సంభూతులుగా కీర్తింపబడ్డారు. మామూ లుగా మహాపురుషుల జీవితాన్ని అవతార పరిసమాప్తి నంతరం కాని, లోకప్రసిద్ధాలు కావు. శంకరభగవత్పాదుల వారి విషయంలో అట్లా కాకుండా, వారి జీవితకాలంలోనే సిద్ధా గ్రగణ్యులవారనే అన్న ఆరాధన వారుపొందారు. బహుముఖమైనవని వారి ధ్యేయాలు. నేర సమ్మతమైన ప్రాచీన మతపునరుద్ధరణమే ఆయన పరిమాణయత్నమైనా, అసేక్షితా ద్వైత అనైక తుష్టిశక్తులు, మతాన్ని అలంబనం చేసికొని విజృంభించడాన్ని భగవత్పాదులు తీవ్రంగా గర్హించారు. సౌశీల్యమూ, అజ్ఞానమూ పరమార్థాలని ప్రతిపాదిస్తూ, శుష్కకర్మలను తీవ్రంగా నిరసించారు లంకరులు. తాను నమ్మనిచో నమ్మటికీ. తల్లికి ప్రేతకర్మలను స్వయంగా ఆచరించటద్వారా, సనాతనుల కోపానికి గురియ్యవారు. ఈ పని చేసినందుకు గాను పురోహితులు భగవత్పాదులను వెలి వేశారు.

కర్మకాండనంతా సమూలంగా పెరికివేసి సత్య ప్రతిపాదనం చేసిన బుద్ధ భగవానునికి, ఈ పరివ్రాజక ప్రభువు వారసుడని చెప్పి లేమా. సమకాలికులైన ఆచార్య వర్యులతో వాదిస్తూ జాలిమాత్రం చేతగాక, జన్మ మాత్రం చేతగాక, జ్ఞానంవల్లనే ఎటువంటి వారైనా, భగవదనుగ్రహం పొంది, మోక్షార్హు లౌతారని శంకరులు ప్రతిపాదించారు. జ్ఞానా న్వేషణకు, కులమూ, వర్ణమూ, జన్మమూ, ఏమాత్రమూ ప్రతిబంధకాలు కావు. పరమ గతికానిపోయేదిజ్ఞానమొక్కటే కరులే ద్ధాంతం. అన్ని మతాలూ, ఉపనిషద్దాలలో, పరమేశ్వర పాద సమాశ్రయణాన్నే లక్ష్యంగా చేసికొన్నవని భగవత్పాదులు నిరూపించారు. ఆత్మ తత్వ మార్గాన్ని ప్రసాదించారు. ఇంతేకాకుండా పండి తులకూ, విద్వాంసులకూ, శిరోధార్యాలైన మహామహోపాధ్యాయులనూ, స్తోత్రాలనూ, లెక్కకు మిక్కుటంగా ప్రసాదించారు. మహోన్నత్రా లలో, విద్వాంసులూ, అచార్యవర్యులూ శంకర విరచిత గ్రంథాలనూ,నేటికీ అధ్యయన, అధ్యాప నలు గానిస్తూనే వుంటారు. శంకరులు ప్రతి పాదించిన అద్వైతమతాన్ని వ్యాఖ్యానించటంలో పలుత్రోవలు తొక్కుతున్నా, పలు వివాదాలు తెలెత్తినా ఈదేశంలో అద్వైతం పట్ల ఎవ రికీకూడా అగౌరవపర్చన్నిట్టేదు. భగవత్పాదుల వారు కాషాయాంబరధారియై పలాశ దండాన్ని చేపూని, హిందూ దేశమంతా నాలుగు దిక్కులా పర్యటన గావించారు. అత్యద్భుతమైనవారి కౌశ లాన్ని ప్రదర్శించి, దేశంలో వాలుగువైపులా ప్రధానమైన స్థానాలలో అది శంకరులవారు నాలుగు అచార్య పీఠాలను స్థాపించారు. ఉత్త రాన బదరీవాక్‌లోను; తూర్పున పూరీలోను ఇంకా ఇతరత్రా ఇలాంటి అచార్య పీఠాలను నెలకొల్పారు శంకరులు. వీటన్నింటికీకేంద్రంగా దక్షిణదేశంలో తాను ఏ ప్రదేశాన్నంచి, తమ ప్రచారం ప్రారంభించారో, ఆ ప్రదేశంలో, ఒక గొప్ప దేవతాలయమూ, మఠమూ స్థాపిం చారు. నేటికీ కూడా దక్షిణదేశం, దేవతాత్మ కంగా ప్రసిద్ధిని నిలుపుకుంటూనే వున్నది. నేటికీ కూడా శరద్ఋతు సమాగమంతో, శంకర భగవత్పాద ప్రతిపాదిత, అద్వైత ప్రచార శీలురైన సాధు సన్యాసులు దేశం నలమూ లల, సంచారం చేసేందుకు బయలుదేరు తూనే వుంటారు. శంకర భగవత్పాదుల ముప్పై రెండేళ్ళ వయస్సున బ్రహ్మసిద్ధి పొందినారని ఐతిహ్యం వున్నది. కాని కొందరు భగవత్పాదులవారు బ్రహ్మసిద్ధి పొందడం సంగతిని ఒప్పుకోక అదృశ్యమైపోయినారని చెప్పేగాథ కూడా ఒకటి వున్నది.

మూల పురుషుడైన అది శంకరభగవత్పా దులను గూర్చి ఇంతగా ప్రస్తావించ టంలోని అవసరమేమిటో, కామకోటి పీఠాది పతియైన ఇప్పటి శ్రీవారిని చూడటంతో వాకు బాగా అవగతమైంది. సాక్షాత్తూ అది శంకర భగవత్పాదులవారి వలెనే నేడున్నూ శ్రీవారు దివ్యబోధను కొనసాగిస్తున్నారు.

దీనికి సంబంధించినదే అయిన ఒక సంప్ర దాయంకూడా వున్నది. అది శంకర భగవ త్పాదులు, తమ భక్తులకూ శిష్యులకూ తా మెల్లప్పుడు కూడా ఈ పీఠాధిపతులైన, ఆచార్యవర్యులతో చాయామాత్రంగా వెన్నంటి ఉంటూ, భక్తులను కరుణిస్తూ వుంటామని అని గ్రహించినవారుట. ఇట్టిదే ఒక విశ్వాసం టిబెట్ దేశపు 'లామాలకు సంబంధించి నదికూడా వున్నది. మామూలుగా పీఠాధి పత్యం వహిస్తున్న స్వాములవారినిర్యాణ సమ యంలో, స్వాములు పేర్కొన్న లేతవయస్సు వ్యక్తికి తదనంతర పీఠాధిపత్యం సంక్ర మిస్తూ వుంటుంది. సర్వ సామాన్యంగా ఇటు వంటి వ్యక్తి పదేళ్ళ లోపు వయస్సు లోనే వుంటాడు. ఆతరువాత వేద వేదాంగాలు సర్వ శాస్త్రాలూ, సమస్త విద్యలూ, ఆయా రంగాలలో నిష్ణాతులైన విద్వద్వరేణ్యుల ద్వారా స్వామి అధ్యయనం చేస్తారు. యోగమూ, ఉపాసనా, తదితరములైన ఆధ్యాత్మిక సిద్ధులూ స్వామి కరస్థం చేసుకుంటారు తదుపరి. తరు వాత ప్రజలలో బోధి ప్రారంభిస్తారు. ఈ పరంపరలోగొప్పదైన సంయమమూ పూత చారిత్రమూ లేనివా రెవరు యిన్ని శతాబ్దాల లోను ఐతాధిపత్యం వహించలేదను సత్యం గమనార్హం.

వేంకటరమణి, ప్రస్తుతం కామకోటి పీఠాధిపతులైన శ్రీవారి దివ్య చారిత్రాన్ని ఉజ్జ్వల ఘట్టాలలో వివరించారు. శ్రీవారి బంధుకోటిలో, ఆయనకు వరునకు సోదరు డైన వాలోకరు కీళ్ళ నొప్పులు వ్యాధితో ఎన్నో సంవత్సరాలుగా మంచానికి అంటిపెట్టి కొని వుండవలసి వచ్చింది. శ్రీవారు వారిని అనుగ్రహించి వారి వద్దకు వెళ్ళి చూసి, ఆయన శరీరాన్ని స్పృశించినంత మాత్రం చేతనే ఆయన వ్యాధి సంపూర్ణంగా నిమ్మ ళించింది. శ్రీవారు ఆయనను తాకిన మూడు గంటల వ్యవధిలోనే ఆరోగ్య గ్రస్తుడు లేచి పక్కమీద కూర్చొనటమే కాకుండా, పక్క దిగివడవడం, సంపూర్ణంగా రోగ విముక్తుడు కావటం జరిగింది. ఇంతేకాకుండా శ్రీవారు ఎదుటివారి మనోభావాలను, ఇట్టే గ్రహి స్తారు చూపీ చూడటంతోనే అన్న దమ్మకం కూడా, ఎవరి సంగతి ఎట్లా వున్నా వేంకట రమణికిమాత్రం సంపూర్ణంగా వున్నట్లు

చీమంత సెకండ్లముల్లు

శ్రీ మానేపల్లి సత్యనారాయణ

కొండంత కాలం
చీమంత సెకండ్లముల్లు—మీ
ఎక్కి కూచున్నది
బరువుగా లాగుతున్నది.
సెకండ్ల ముల్లు
కంటికి కగుపడకుండా
మనసుకి తెలీకుండా
విమిషాల మీదికీ
గంటల మీదికీ లాక్కుపోతున్నది
కాలం—!
ఎంత చిత్రమయిందనీ !
యిట్టే గడిచిపోతుంది.
సెకన్లు శతాబ్దాలుగా మారి
కాలాన్ని తెలిసివ్వవు
ఎంతలో ఎంత జరుగుబుంది !
శతాబ్దాల చరిత్ర ఆలోచిస్తే
అంతా యిప్పుడే జరిగినట్టు
అంతా మనకి తెలిసినట్టూ
చిత్రమయిన అనుభవం కలుగుతుంది.
అంతనీ
చీమంత సెకండ్లముల్లు చేస్తున్నది.
భవిష్యత్తులో
ఎప్పుడో ఎప్పుడోఅని
ఎదురుచూసి వేసారినవి
యిట్టే — గతంగా
మారిపోతాయి
ఎన్నెన్ని జీవితకాలాలూ
యిట్టే గడిచిపోతాయి.
అల్లదిగో
మా తాతయ్యపాటోగోడని
ఆయన్ని ఎరుగనట్లు నేను
చిన్నప్పుడు ఆయన
ఎన్నో సంగతులు చెప్పాడునాకు
నేను జీవితానికి బొత్తిగా
కొత్తవాణ్ణి— చిన్నవాణ్ణి
ఆయన— జీవితానికి చివర్లో
ఉన్నవాడు— ముసలివాడు—
ఆనాడు— నజీవంగావున్న ఆయన
ఈనాడు పాటోలోకి వెళ్ళిపోయాడు.
మామాన్నగారు— అయినా
బాగా పెద్దవారయ్యారు
యింకనేను— జీవితంలో
రాలు తేరాను—
యింత జరిగిందా ?
అంతా ఒకక్షణంలో
జరిగినట్టే అనిపిస్తుంది
యేదో చిత్రంగా— వింతగా
అవన్నీ యింకా కొత్తగా
తడియారని అక్షరాల్లాగే
తోస్తాయి మనసుకి !
అయినా— జీవితకాలాలు
గడిచిపోనే పోయాయి !
యింతవనీ
చీమంత సెకండ్లముల్లు చేసింది.
కొండంత కాలాన్ని
చీమంత సెకండ్ల ముల్లే
లాక్కు పోతున్నది
శాస్త్రకారులూ
చరిత్రకారులూ చెబుతారు
ఈ భూమీ— ఈ సృష్టి
ఈ మానవలోకం
పుట్టి ఎన్నో కోట్ల కోట్ల
ఏళ్లయిందనీ—!
అన్ని కోట్ల యేళ్లనీ
చీమంత సెకండ్ల ముల్లే
లాక్కుపోయింది !
అబ్బ— యీసెకండ్లముల్లు
ఎంతకయినా వుంది.
ఎన్నెన్ని మహాసంఘటనలో
జరిగిపోతాయి
భవిష్యత్తు లయిట్టే
గతంగా మారిపోతుంది
మాతాతయ్య లాగ
ఎందరో సజీవవ్యక్తులు
పాటోలుగా మారిపోతారు
మరి—! నేనూ
పాటోగానే మారిపోతానే—!
చీమంత సెకండ్లముల్లు
సమ్నూ పాటోగా మార్చేస్తుందా ?
కొండంత కాలాన్ని
లాక్కుపోయిన సెకండ్లముల్లు
నన్నుమాత్రం ఉంచుతుందా
నేనూ— అద్దం వెనక్కి చేరి
పాటోగా మారిపోవాలి
అబ్బ— సెకండ్లముల్లు
ఎంతకయినా వుంది—!



• Since freshly washed slip-covers should be smoothed onto furniture while slightly damp, weltings, flounces and zipper facings dry more slowly than they should. Speed the drying with an electric fan.

సోఫాలకు తొడిగే కత్తగలేబులు మొట్ట మొదటిసారిగా తడిపినప్పుడు త్వరగా ఆరక పోవచ్చు. అవి ఇంకా కొంచెం తడిగా ఉండగనే ఎక్కించవలసి ఉంటుంది. 'ఫాను' ఉపయో గిస్తే అవి కొంత త్వరగా పొడిబారుతాయి.

గ్రహస్థితి

వక్రీతని, మేషంలో — కేతువు, సింహం—గురువు తులా—రవి శుక్రులు ధనుస్సు—బుధుడు మకరం — కుజ, రాహువులు కుంభం చంద్రుడు—సింహ కన్య, తులా రాసులు.

ఈ వారము, చేరుశనగపప్పు, సూదెధరలు, నిలబడి వుంటవి.

మేషం

[అశ్విని, భరణి, కృత్తిక, 1 పా]

ఈ వారము, గురు, బుధ, శుక్ర కుజ, రాహువులు, అనుకూలాలు. మీకుఅన్ని విధాల, కలసి వచ్చే కాలం. పట్టింది బంగారం అవుతుంది. మీ ప్రయత్నాలు, ప్రయాణాలు ఏమీ వృధా పోవు. వ్యవహార విజయాలు, ఆర్థిక లాభాలు, లభిస్తవి. వృత్తి ఉద్యోగాల్లో ఇంటా, బయటా, మంచి గౌరవ మర్యాదలుంటవి. మీ పేరు దేశ వ్యాప్తం అవుతుంది. శత్రువులు, మిత్రులవలెనూ ప్రవర్తించి కార్య ప్రసక్తులుంటవి. సుఖ భోజనాలతో, కాలం హాయిగా గడుస్తుతారు. మంచి, ధైర్య సాహసాలతో, మీ కార్యక్రమాలన్నీ నిర్వ హిస్తారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. వ్యవ సాయదార్లకు, ఆర్థిక పరిస్థితులు బాగుంటవి. విద్యార్థులకు జయము.

వృషభం

[కృత్తిక2,3,4పా,రోహిణి, మృగశిర1,2పా]

ఈ వారము శుక్రుడు, మాత్రం, అనుకూలము. శుభఫలా మీకు పలితాలు అనుభవిస్తారు. మీరు చేసే కృషి జయ నీయమవుతుంది. ప్రయత్నాలు కొంత శ్రమపడి, ఫలించవు. శ్రమకు, ఖర్చుకు తగ్గ ప్రయోజనం పొందగలరు. ఆదరించే స్నేహితు లు సమయానికి లభించి, పనులు సానుకూలం అవుతాయి. ధనం చేతికి అంది వస్తుంది. వ్యాపార, ఉద్యోగాల ఆదాయం పెరుగుతుంది. అభివృద్ధి సూచనలు గానే ఉంటుంది. మీరు మాట్లాడే కొద్ద తాపాలు తగ్గించుకుంటే చాలామంచిది. శ్రమ తోకూడినప్రయాణాలుండేటమే, లాభిస్తుంది. ముఖ్యంగా ఆరోగ్యదృష్టిలో శ్రద్ధ చాల అవసరం. చిలిపి, కలహాలకి కాలు దువ్వ వద్దు. ఖర్చు వుంటుంది. స్పెక్యులేషన్ సామాన్యం. వ్యవసాయదార్లకు సామాన్యం. విద్యార్థులకు సామాన్యం.

మిథునం

[మృగశిర3,4పా,ఆరుద్ర,పునర్వసు1,2,3పా]

ఈ వారము గురు, బుధ, శని,కేతు వులు అనుకూలము. ప్రస్తుత పరిస్థితులు ప్రోత్సాహకరంగానే ఉంటవి. ఏవారం నేసిన పనులు ఫలించవు. శ్రమకు, ఖర్చుకు తగ్గ ప్రయోజనం పొందగలరు. ఆదరించే స్నేహితు లు సమయానికి లభించి, పనులు సానుకూలం అవుతాయి. ధనం చేతికి అంది వస్తుంది. వ్యాపార, ఉద్యోగాల ఆదాయం పెరుగుతుంది. అభివృద్ధి సూచనలు గానే ఉంటుంది. మీరు మాట్లాడే కొద్ద తాపాలు తగ్గించుకుంటే చాలామంచిది. శ్రమ తోకూడినప్రయాణాలుండేటమే, లాభిస్తుంది. ముఖ్యంగా ఆరోగ్యదృష్టిలో శ్రద్ధ చాల అవసరం. చిలిపి, కలహాలకి కాలు దువ్వ వద్దు. ఖర్చు వుంటుంది. స్పెక్యులేషన్ సామాన్యం. వ్యవసాయదార్లకు సామాన్యం. విద్యార్థులకు సామాన్యం.

కర్కాటకం

[పునర్వసు4పా, పుష్యమి, ఆశ్లేష]

కర్కాటకం: ఈ వారము, రవి, శనులు. మాత్రం అనుకూలము. కాని, మిత్రుల వలి తాలు తప్పవు. ఖర్చు మీకు కొంచెం శ్రమతో కూడిన కాలము. రకరకాల ఇబ్బందులు మీద పెట్టుకున్నట్టుగానే. కీడు కలగటానికి అవ కాశం ఉంటుంది. ప్రవర్తనలో, మాటలు, జాగ్రత్త వాడండి. చిలిపి తగాయిదాలు పెట్టుకు బట్టుకో మీ పనుల. మీకు కలగకుండా ఉత్పాదం. లక్ష్యాలు, ఆదాయాలు సానుకూలంగానే ఉంటవి. ఉద్యోగస్థులు సంతోషంగా వుంటవి. మీ పేరు దేశ వ్యాప్తం అవుతుంది. శత్రువులు, మిత్రులవలెనూ ప్రవర్తించి కార్య ప్రసక్తులుంటవి. సుఖ భోజనాలతో, కాలం హాయిగా గడుస్తుతారు. మంచి, ధైర్య సాహసాలతో, మీ కార్యక్రమాలన్నీ నిర్వ హిస్తారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. వ్యవ సాయదార్లకు, ఆర్థిక పరిస్థితులు. బాగుంటవి. విద్యార్థులకు జయము.

సింహం

[మఘ, పుబ్బ, ఉత్తర 1 పా]

ఈ వారము బుధ, శుక్రులు, మాత్రం అనుకూలాలు. వారంలో, మీరు ప్రయత్నించిన పనులు, కొంచెం ప్రయత్నించి0 పనులన్నీ కలవ టానికి అవకాశం ఉంటుంది. ఖర్చు కలగటానికి అవకాశం లేదు. ఆదరించే స్నేహితు లు సమయానికి లభించి, పనులు సానుకూలం అవుతాయి. ధనం చేతికి అంది వస్తుంది. వ్యాపార, ఉద్యోగాల ఆదాయం పెరుగుతుంది. అభివృద్ధి సూచనలు గానే ఉంటుంది. మీరు మాట్లాడే కొద్ద తాపాలు తగ్గించుకుంటే చాలామంచిది. ప్రయా ణాలు. వృత్తి ఉద్యోగాల్లో స్థితిగతులు సానుకూ లంగానే ఉంటవి. మీ పేరు దేశ వ్యాప్తం అవుతుంది. శత్రువులు, మిత్రులవలెనూ ప్రవర్తించి కార్య ప్రసక్తులుంటవి. సుఖ భోజనాలతో, కాలం హాయిగా గడుస్తుతారు. మంచి, ధైర్య సాహసాలతో, మీ కార్యక్రమాలన్నీ నిర్వ హిస్తారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. వ్యవ సాయదార్లకు, ఆర్థిక పరిస్థితులు. బాగుంటవి. విద్యార్థులకు సామాన్యం.

కన్య

[ఉత్తర2,3,4పా,హస్త,చిత్త 1,2,పా]

ఈ వారము, గురు, శుక్ర, రాహు కుజులు, అనుకూలాలు. శుభ ప్రయోజనాత సర్వ విధాల మీకు,రక్షణ విస్తుదిమీదనే పడినందులో మంచి నిస్తుంది. వారారంభం నుండి మీరు కృషి చేసే పనులు, ఫలదాయ కాలున్నవి. ప్రయత్నించిన పనులన్నియు, అనుకూలమై, ఆదాయంతోపాటు, పేరు ప్రఖ్యాతులు, సిద్ధిస్తాయి. నష్టపోయినవి అదుకునే స్థితిలో లభ్యమవుతాయి. వ్యవహారాలు ప్రయాణాలు చేస్తారు. లాభిస్తవి. స్పెక్యు లేషన్ లాభిస్తుంది. వ్యవసాయదార్లకు, ఆర్థికంగా బాగుంటుంది. విద్యార్థులకు బాగుంటుంది.

తారాబలం-చంద్రబలం

28—12—69 మొదలు 3—1—1970 వరకు

తుల

[చిత్త 3,4పా, స్వాతి, విశాఖ1,2,3,పా]

ఈ వారము రవి, శుక్ర, బుధ, కేతు వులు అనుకూలాలు. వారారంభంలో, పనుల లోనూ, ఆర్థికవిషయాలందు, విషయాలలో కొన్ని చికాకులు. ఆటంకాలు, దాటేస్తవి. కొంచెంవోర్పు వుట్టుంది. ధైర్యాన్ప్రయత్నిం చేటారు. ప్రయత్నించిన పనులన్నీ ఫలిస్తవి. మీకు అకస్మాత్తుగా అవకాశం లేదు.

వోర్పును విడిచి, కార్య సిద్ధి మాత్రం, ఇంకొంచెం లేదు అని, మాత్రం ప్రయత్నించండి. మీ ప్రయత్నాలు సమర్థవంతం అవుతాయి. మీ మనోధైర్యం పెరుగుతుంది. ఆర్థిక లావాదేవీలో ఇబ్బందులు తొలగుతవి. మీ పేరు ప్రతిష్ఠలు పెరుగుతవి. ఉద్యోగస్థులు సంతోషంగానే ఉంటవి. ఆర్థిక లావాదేవీలో ఇబ్బందులు తొలగుతవి. ఆదాయం పెరుగుతుంది

మృత కళేబరం

(గత ఆదివారంనంచిక తరువాయి)

మూలం:
శ్రీ కుంజబ్బుల్లా
అనువాదం
శ్రీ జె కృష్ణమూర్తి

సోనా అమ్మని రిక్షాలోనే వుంచి డాక్టరు దగ్గరికి వచ్చాడు. దగ్గర్లోనే మరో పెద్ద డాక్టరు నిర్లక్ష్యంగా ఒ మూసుగ్రిక తిరగేస్తున్నాడు. ఆయన్లోని అర్థంలేని యువతుల సౌందర్యాన్ని ఆసక్తిగా చూస్తున్నాడు. సోనా ఎదురుగా వచ్చి నిలబడగానే మొహిదీ సాహెబ్ తలత్రిప్పి చూశాడు. ఆమ్మని పక్కగదిలోకి తీసుకురమ్మని సోనాకు చెప్పాడు. డాక్టరు అప్పుడే పిల్లవాణ్ణి పరీక్ష చేస్తున్నాడు. ఆ పిల్లవాడి పొట్ట ఉబ్బివుంది. బాధగా మూలుగుతున్నాడు.

సోనా అమ్మని పక్కగదిలోకి తెచ్చి పడుకో బెట్టాడు. ఏదు నిముషాలతర్వాత మొహిదీ సాహెబ్ అక్కడికి వచ్చాడు. సావధానంగా లోగిని పరీక్ష చేసి కాస్సేపు ఏదో ఆలోచించి ఇంజెక్షన్ ఇచ్చాడు. భయపడవలసిందేమీ లేదని సోనాకి ధైర్యం చెప్పాడు. డాక్టరు లేచి నిల్చున్నాడు.

సోనా అమ్మని తీసుకుని తిరిగి ఇంటికి వచ్చేసరికి అంగులి లాంతరు ఎదురుగా కూర్చుని ఎదురుచూస్తూ వుంది. "అంగుల్! మాకోసం ఎదురుచూసి చూసి నీకు విసుగెత్తిందను కుంటాను" సోనా అన్నాడు.

అమ్మని పట్టుకుని పడుకోబెడుతూ అంగులి అన్నది,—"లేదు. ఇప్పుడేగా మీరిద్దరూ వెళ్ళింది" "సోనా, నువ్వు అంగులిని ఇంటిదాకా ఒదిలిపెట్టిరా' అమ్మ బలహీన స్వరంతో అన్నది.

అంగులిని గుడిసెలో వుండుకోడానికి అమ్మ భయపడుతుంది. పెళ్ళికాకముందే ఇంట్లో తెచ్చి పెట్టుకుంటే వలుగురూ నానారకాలుగా అంటారు. ఆ అవకాశం వాళ్ళ కెందు కివ్వాలి?

ఇద్దరూ బయటికి వచ్చారు. దగ్గర్లోనే అంగులి గుడిసె వుంది. అంగులి తన గుడిసెలో ఒంటరిగా వుంటుంది. అంగులి అలా వుండడం సోనాకు బాధాకరంగా వుంది. అమ్మకు కాస్త నయమయ్యాక అంగులిని తన గుడిసెకు తెచ్చుకుంటాడు — అయితే ఆరోజు ఎప్పుడో .....

గుడిసెకు వెళ్ళింతర్వాత అంగులి దీపం వెలిగించింది. సోనా లోపలికి వచ్చి కూర్చున్నాడు. అంగులి వో స్లేట్లో ఏదో తెచ్చి సోనా ముందు పెట్టింది.

"ఇదేమిటి?" — సోనా అడిగాడు.

"తిని చూడు" — అంగులి అన్నది.

అతను తిన్నాడు ... నోట్ పళ్ళా. తర్వాత నీళ్ళు తాగుతూ అడిగాడు,"ఎవరు పెట్టారు"

"ఇంకెవరు పెడతారు? ఆ బంగళాలోని దొరసాని. ఇప్పుడు మా దొరసాని చాలా సంతోషంగావుంది. బిడ్డ పుట్టాడు. ... మొదటి బిడ్డ! అంగులి అన్నది.

సోనా కాస్సేపటివరకు ఏదో ఆలోచిస్తున్నట్లుండి అన్నాడు, "అంగుల్! ఇంతకీ నీకు బిడ్డ పుట్టే దెప్పుడు?"

అంగులి సిగ్గుపడింది. చీరకొంగులో ముఖం దాచుకుంది.

అంగులిని దగ్గరకు తీసుకుని గుండెల కదుముకోవాలని పించింది సోనాకు. అయితే పెళ్ళికాకముందే ....? అటుంటి ఆలోచన లాగాడదని లోలోపలే అణచుకున్నాడు.

"ఇక నేను వెళ్ళనా?" — సోనా లేచాడు. "అంగుల్! ఇక్కడ ఒంటరిగా వుండడానికి నీకు భయం వెయ్యదా?" — మళ్ళీ అడిగాడు.

"ఎందుకు భయం?"

"ఎవరైనా రౌడీ కుర్రాళ్ళు వచ్చారనుకో" గదిలో ఒ మూలగా పడివున్న చీపురుకేసి వ్రేలితో చూపించింది అంగులి.

సోనా సంబరపడ్డాడు. 'పిల్లంటే యిట్లా ఉండాలి" అనుకున్నాడు.

• • •

చాలా రోజులవరకు అంగులి కనిపించక పోయేసరికి సోనా ఒనాటి పాయంత్రం గుడిసెకేసి దారి తీశాడు. పిచ్చిదానిలా జుట్టంతా విరబోసుకుని వాకిలిదగ్గర కూర్చుని వుంది అంగులి. సోనాని చూడగానే లేచి లోపలికి పోయి తలుపు మూసేసింది.

సోనా బిత్తర పోయాడు. కలకాదు కదా అన్న సందేహం కలిగింది.

తలుపుతట్టి పిలిచాడు"అంగుల్! తలుపుతెరు ఎందు కిలా చేస్తున్నావ్?"

అంగులి బొంగురు గొంతుతో అన్నది "ఏమీలేదు. మీరొక్కణ్ణుంచి వెళ్ళిపండి.

సోనా అత్యర్థాన్ని అణచుకుంటూ ప్రశ్నించాడు, "అంగుల్! ఏమైందో నాకు చెప్పు"

అంగులి వెక్కి వెక్కి ఏడుస్తూ వుంది. ఆమె వెక్కిళ్ళు పెడుతున్న ధ్వని తలుపు కీళ్ళ తల వున్న సోనాకి వినపడింది. అంగులి ఏడ్వడం మొదలు పెడిగా చూస్తున్నాడు సోనా, కన్నీళ్ళు తుడిచి ఆమెకు ధైర్యం చెప్పాలని ఎంతో కోరిక కలిగింది. కాని తలుపు మూసివుంది. ఉన్నట్టుండి తలుపు తెరుచుకుంది. అంగులి బయటకు వచ్చింది. అతనికేసి చూడకుండానే ముందుకుపోయి వో మూలగా కూర్చున్న వాంతి చేసుకోసాగింది. తర్వాత లేచి గుడిసెలో లోపలికి వెళ్ళి తలుపు వేసుకుంది. నిలబడివున్న సోనాతో అన్నది, 'ఇక ముందెప్పుడూ ఈపతితను చూడడానికి ఇక్కడికి రావద్దు.'

బదాబులేదు. సోనా ఏదుటు నోరు విప్పి తన పతనాన్ని వివరించి ఎట్లా చెప్పగలుగుతుంది?

ఏ దిక్కూలేని అంగులికి ఒక విధంగా సహాయపడుతూ వుంది దొరసాని. రోజూ ప్రొద్దుటే అంగులి దొరసాని బంగళాకు వెళుతుంది. ఇల్లూ, శ్రెటిన్, బాత్‌రూం అన్నీ శుభ్రం చేస్తుంది. దొరసాని రోజూ అన్నం పెడుతుంది. నెలకు వది రూపాయలు జీతం కూడా ఇస్తుంది.

అంగులికి పనిచెయ్యడమంటే ఇష్టం దొరసాని బంగళాలోని కోళ్ళన్నా, తెల్ల కుందేళ్ళన్నా అంగులికి ఎంతో ప్రేమే. అయితే ఆ బంగళాలోని ఒ వ్యక్తి అంటే మాత్రం భయం అంగులికి. ఆయనే ఇషిగార్ సాహెబ్. తను ఇల్లు ఊడుస్తున్నప్పుడు తన శరీరం కేసి అదేపనిగా చూస్తుంటాడు. పెద్ద పెద్ద మీసాలూ ఫ్రెంచిపు పెచ్చులున్న ఎర్రటి ముఖమూ, క్రూరంగా కనిపించే కళ్ళు— భయంకర స్వరూపం. ఆయనే దొరసాని భర్త. ఇంత నికార న్యక్తి అందమైన లేడి పిల్లలాంటి దొరసానికి భర్తగా దొరకడం అంగులికి బాధ కలిగిస్తుంది.

ఎప్పటిలాగే అంగులి బంగళాకు వచ్చింది. దొరసాని కనిపించలేదు. ప్రసవానికై దొరసాని ఆసుపత్రికి వెళ్ళినట్లు తెలిసింది. అంగులి ఇల్లు ఊడుస్తూవుంది. ఇషిగార్‌సాహెబ్ చాకుతో ఆపిల్‌పండు కోసుకు తింటున్నాడు. తర్వాత అంగులిదగ్గరిదోకివచ్చింది. పడకలు సర్ది, గది వూడ్వసాగింది. వున్నట్టుండి గది నిండా చీకటి క్రమ్ముకుంది. వెనక్కితిరిగి చూస్తే ఇషిగార్ సాహెబ్ తలుపు గొళ్ళెం పెట్టి నిల్చుని తనకేసి క్రూరంగా చూస్తున్నాడు, ఇషిగార్ సాహెబ్ చేయి ఇటుపక్కగా వస్తున్నట్టు అంగులి తెలుసుకుంది. ఆమె గొంతు ఎండిపోయింది. పెదవి నిప్పడానికి ధైర్యం లేదు.అంగులి నిప్పపోయంగా మంచం మీద కూర్చుని చిరిగిన పాత చెప్పుల్ని తిప్పి క్రింద పడేసింది.

అంగులి ఇదంతా చెప్పలేదు. సోనాకు మాత్రం సందేహం కలిగింది. దేవకన్యలా తను ఆరాధిస్తున్న అంగులి తనకు ద్రోహం చేసింది! .... తనమనసులోని బాధని పోగొట్టుకోడానికి ప్రయత్నం చేసి విఫలుడయ్యాడు. ఇంకా జీవిస్తూనే వున్నాడు నిజార్ ఆహ్మద్ చీవాట్లు తింటూ... డిసెక్షన్ హాలులో పనిచేస్తూ ... మందు-పీసాతో ఆసుపత్రి ఎదుట క్యూలో నిల్చుంటూ .....

* * *

ఆ సంఘటన జరిగిన తర్వాత అంగులిని మళ్ళీ చూశ్లేదు. చివరిసారిగా ఆసుపత్రిలో చూశాడు ఆమె శవాన్ని.

విషపూరితాల్లేని అడవి పళ్ళను తెచ్చి విషం తయారు చేసుకుని తాగింది అంగులి. అయితే వెంటనే చచ్చిపోలేదు. వారంలోజులు ఆసుపత్రిలో పడుకుని వానాబాధలు పడ్డ తర్వాత చచ్చిపోయింది.

అంగులి ఆసుపత్రిలో వుందని తెలిసి వెళ్ళి చూసి రమ్మని సోనాకు అమ్మ ఎన్నోసార్లు చెప్పింది. ఆసుపత్రికి వెళ్ళకుండానే, అంగులిని చూడకుండానే అమ్మకు నీవేవో అబద్ధాలు చెప్పి తప్పించుకుంటూ వచ్చాడు సోనా.

బంధువు లెవరూ లేకపోవడంవల్ల ఆమె శవాన్ని తీసుకుపోవడానికి ఎవరూ రాలేదు. శవం ఆసుపత్రిలో పడివుంది. ఏమైతేనేం అంగుళ్ళ చచ్చిపోయింది. ఎప్పుడువెళ్ళి దాన్ని తీసుకువస్తాను అనుకుంటూ సోనా ఆసుపత్రికి వెళ్ళాడు.

ఆసుపత్రిలో శవాలు వేసే గదిలో గుడ్డ కప్పివుంది. అంగులి శవంమీద గుడ్డతీసి చివరిసారిగా అంగులి ముఖాన్ని చూశాడు. తిరిగి ముసుపటిలాగే గుడ్డ కప్పేసి దుఃఖతప్త హృదయంతో బరువుగా బయటకు వచ్చాడు

ఏర్పాటు సోనా ఎప్పటిలాగే తన పనిమీద మెడికల్ కాలేజికి వెళ్ళాడు. ఒక్షిషియన్ నిజార్ అహమ్మద్ నిర్ణీత సమయానికి ముందే వచ్చి వున్నాడు. సోనాని చూడగానే "ఒరే, సోనా!ఇట్లారా ఎంతసేపట్నుంచి నీకోసం ఎదురుచూస్తున్నాను".

సోనా అతనిగదిలోకి వెళ్ళాడు. నిజార్ పదునైన రేజర్ సోనాకిస్తూ ఆజ్ఞాపించాడు, "ఒ కొత్త శవం వచ్చింది నువ్వెళ్ళి వెంట్రుక లన్నీ గొరిగెయ్!"

సోనా రేజర్ తీసుకుని దగ్గరేవున్న గది కేసి వెళ్ళాడు. టేబుల్‌మీద ప్లాస్టిక్ బట్టల లోపల శవం వుంది. బట్ట తీసి ముఖంచూపి విప్పాలుడ్డె పోయాడు సోనా. అంగులి శవం' శవం తీసుకుపోవడానికి ఎవరూ రాలేదు. ఆసుపత్రివాళ్ళు కాలేజికి పంపించారు.

"ఎందుకువా, అట్నాపంచున్నావ్ గాడిదా, వయసులోవున్న పిల్ల అందాన్ని చూస్తున్నావా? త్వరగా చెప్పిన పని చెయ్" — నిజార్ తిడుతున్నాడు.

సోనా చెయ్యి మిషన్‌లాగా పనిచేస్తూ వుంది. భూమి తిరుగుతున్నట్లనిపిస్తోంది. నిజార్ దగ్గరగా వచ్చాడు కాని సోనా ఒతన్ని మూర్ఛిల్లకపోయాడు. నిజార్ రావడంతోబట్టని పూర్తిగా లాగివేశాడు. అంగులి శవం నగ్నమై పోయింది. బట్టని లాగకుండా నిజార్ చేతుల్లో నిరోధించాలనుకున్నాడు సోనా. తొడని కొద్దిగా చీల్చాడు నిజార్. ఏదో ఇంజెక్షన్ చెయ్యాలని — పనిచేస్తూ నిజార్ అడిగాడు "నీకే రంకుఖాతా తెలుసా?"

"ఉహూ" — సోనా పెదవులు విచ్చుకోలేదు. "ఇది ఇక్కడిదేనని డాక్టర్ సాహెబ్ చెప్పారు. ఇష్టం వచ్చినట్లు చెడు తిరుగుళ్ళు తిరిగితే ఈ గతిపట్టేది.

సోనా ఏమీ పలకలేదు. శవానికున్న పొడవైన చిక్కని వల్లని కేశాల్ని కత్తితో తీసేశాడు. అప్పుడు జ్ఞాపకం వచ్చింది—వల్లగా చిక్కగా వుండే అంగులి శిరోజాల్ని అప్పుడప్పుడు అమ్మ పెచ్చుకుంటూ వుండేదని ఆవెంట్రుకల్ని తన చేత్తోనే కత్తిరించవలసి వచ్చింది. కనుబొమలు కూడా తీసేశాడు. అలాగే శరీరంలోని ఇతర భాగాల్లో వున్న వెంట్రుకలు కూడా.

ఆతర్వాత నిజార్ పాదమ్మైన సూదీ దారం ఇచ్చి శవం పెదవుల్ని కుట్టేయమని ఆజ్ఞాపించాడు. సూది పెదవుల్లోకి గుచ్చుకు పోతున్నప్పుడు తన గుండెలోకే పోతున్నట్లని పించింది సోనాకు. ఆరాత్రి సోనా నిద్రపోలేదు. కళ్ళు మూసుకుంటే ... గొరిగినశిరస్సూ, కుట్టేసిన నోరూ, నగ్నశరీరం కనిపిస్తూ వుంది. తెల్లవారుజామున కొద్దిగా కునుకు పడితే అంగులి కలలో కనిపించింది. అంగులి అతనికేసి చూస్తూ అన్నది: "నేను నీకు ద్రోహంచేశాను. ఆదుఃఖంతో విషం తాగి చచ్చిపోయాను."

ఎంతో వ్యాకులంగా సోనా రోజుల్ని గడుపుతున్నాడు. ఆరోజు అంగులి శవం డిసెక్షన్ టేబుల్ మీదికి వచ్చింది. కావ్వర్ కోసం నుంచి శవాన్ని ఎత్తి స్ట్రెచర్ మీదికీ, అక్కణ్ణుంచి టేబుల్ మీదికీ శవాల మధ్యలోకీ తెచ్చి పెట్టింది సోనాయే.ఇందులో కూడా ఒకప్పుడు వేడిరక్తంప్రవహించిందన్న ఆలోచనే ముందు రాలేదు. అంగులికి ఎలాటి బాధకలగకుండా పసంతాచేసుకుంటూవచ్చాడు.

కాస్సేపటికల్లావిద్యార్థులు టేబుల్‌చుట్టూ మూగారు. కత్తులూ, శస్త్రాలూ సవరించుకుంటున్నారు. కాడ్వర్ రూమ్ తలుపు దగ్గర్నుంచి చూస్తున్న సోనాకు శవంమీద కత్తితో గాటు పెడుతున్న దృశ్యం కనిపించింది. పదునైన కత్తి గుండెలమధ్య గాటు పెడుతూ వుంది. కిర్‌ర్‌ర్‌ర్ ..... ధ్వని అతని గుండెల్లోకి దూసుకుపోయింది. వక్షస్థలం మీద రెండు వైపులనుంచి చర్మం తీసేశారు. మాంసం ముక్కలు ముక్కలుగా టేబుల్ మీద పడుతూవుంది.

చివరకు శవం పుర్రెను పగలగొట్టే లోజు కూడా రాలే వచ్చింది. అది చూసే ధైర్యం లేక సోనా బయటికివచ్చి నిల్చున్నాడు. వో విద్యార్థి వచ్చి సోనాను పిలిచాడు. సోనా లోపలికి వెళ్ళాడు. ఆ విద్యార్థి సోనా చేతికి కొన్ని పరికరాలు ఇస్తూ "సోనా, ఈపుర్రెని పగలగొట్టు. మాకు పగలడం లేదు" అన్నాడు.

సోనా ఏం పలకలేక పోయాడు. పరికరాల్ని చేత్తో పట్టుకుని మౌనంగానిలుచున్నాడు.''త్వరగానాకానియ్,అలస్యమవుతూవుంది"

పురెమేద పీల పెట్టె మత్తితో కొట్టసాగాడు సోనా. ఎంతసేపు అలా కొట్టాడో అతనికే తెలీదు. పుర్రె పగిలింది. తెల్లని.. కాదు పల్చని పసుపు వస్త్రంలో ఎన్నో రహస్యాలవుడతలోత్పున్నమెదడుఅతనికికనిపించింది

అద్భుతమైన ఆ మెదడు తనను ఎన్నో సార్లు జ్ఞాపకం చేసుకుంటుంది.

[మూల రచయిత అనుమతితో]

సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్

(5వ పేజీ తరువాయి)

గ్జాండర్‌కు సుప్రసిద్ధకళాకారుడు రవాల్డ్ తో పరిచయమైంది. గ్రే మోకాలుకు టి. బి. పస్టే, ఫ్లెమింగ్ వైద్యం చేశాడు. గేవల్ల ఫ్లెమింగ్ చేల్సీ సాలబ్బరిలో నడ్డ డగ్గాడు. అధునిక కళా విధానంలో ఫ్లెమింగ్ బొమ్మలు గీయడం మొదలు పెట్టాడు. అతన గీసిన సెయింట్ పీటర్ మెడికల్‌స్కూల్‌లోని పిల్లలవార్డు బొమ్మను చూసి అందరూ మెచ్చుకున్నారు. విశ్రాంతి కళా కౌశలానికి గ్రే చాలా సంతోషించాడు. అయితే, ఫ్లెమింగ్ నడదగా సూక్ష్మజీవుల చిత్రాల లాంటివి గీస్తూ ఎక్కువగా వివాదిస్తూండేవాడు.

ప్రథమ ప్రపంచయుద్ధం కారణంగా, రెడ్‌క్రాస్‌తోపాటు అతడు అనుచరులు ఫ్రెంచ్ దేశానికి తరలారు. ఇక్కడ పనిచేసేటప్పుడు ఫ్లెమింగ్ రసాయనిక సంక్రమణ నిరోధిం (Antistpetics) వాడకాన్ని వ్యతిరేకించాడు. ఈ నిరోధినులు సూక్ష్మజీవులను నాశనం చేస్తాయి. పరిశోధన ఫలితం, శక్తి మంతమైన ఆంటి సెప్టిక్స్ సూక్ష్మజీవులతోపాటు తెల్ల కణాలను కూడా నాశనం చేస్తాయని, ఫ్లెమింగ్ గ్రహించాడు. సూక్ష్మజీవులను బలంగా ప్రతిఘటించి నాశనం చేయగల్ వాటిలో తెల్లకణాలే ప్రభావమైన వని ఫ్లెమింగ్ నమ్మాడు.

జీవకణాలలోను, స్రావాలలోను, ఉన్న సూక్ష్మజీవులకు సంబంధించిన ఒక ముఖ్య ధాతువు [మూలకం] గురించి వ్రాసిన పత్రాన్ని 1922 జనవరి 13 న రాయల్ సొసైటీకి సమర్పించాడు ఫ్లెమింగ్. ఆ ధాతువుకు లైజోజైమ్ అని పేరు పెట్టాడు.

ఫ్లెమింగ్‌కు ఒకసారి బాగా జలుబు చేసింది. కళ్ళు, ముక్కు ఏకమైనాయి. అత సమయాలు స్రావాలను భద్రపరచి వాటిమీద పరిశుభ్రమైన సూక్ష్మజీవాల (Culture) ను పరిశీలిస్తున్నాడు. నాలుగు రోజులతో స్రావాల ఉపరితలం మీద పసుపుపచ్చని సూక్ష్మజీవుల పొర ఏర్పడింది. దానిమీద తన ముక్కు లోంచి కారే (Mucous) ద్రవాన్ని కాస్త వీరుకలిపి ఒక చుక్క ఏం జరుగుతుందో చూద్దామని ఆ పసుపు పొరమీద విడిచిపెట్టాడు! క్షణంలో ఆ చుక్క పడిన చోట పసుపుపుంగులో ఉన్న సూక్ష్మజీవుల పొర కాస్త అదృశ్యమైంది ! ఇంకా పరిశోధనలు చేశాడు ఫ్లెమింగ్. కప్పుళ్ళలో, ఉమ్మిలో, కణజాలాలలో,రక్తంలో శరీర అవయవాలన్నింటిలోనూ లైజోజోమ్‌లు ఉన్నట్లు తేలింది. ఇంకా వేటిలో ఉంటుంది ? కోడిగుడ్డు తెల్లసొనలో, అవుపాలలో, చనుబాలలో లైజోజోమ్ కనిపించింది. 'లైజోజోమ్' చాలా వ్యాప్తిపొందిన సూక్ష్మ ప్రతి జీవ పదార్థం. అది బహుశా అన్ని జంతు కణాల్లోనూ ఉంటుంది. సూక్ష్మజీవులను ప్రతిఘటించడానికి ఇదిప్రధానమైన నిర్వాటు' అని వ్రాశాడు ఫ్లెమింగ్. వ్యవస్థీకృతమైన రోగ సంక్రమణ నిరోధిని లైజోజైమ్.

1928 లో ఒకనాటి పొద్దువ్వే ఫ్లెమింగ్‌కు కొత్త విషయం ఒకటి కనిపించింది. తను స్టెఫిలో కాకస్ అనే సూక్ష్మజీవులు పెరుగనీయకుండా, చంపేస్తుంది. అచ్చుక్కం చేసే సస్తుందికూడా! చిప్పలోని సూక్ష్మజీవుల్ని ఈ పెన్సిలిన్ అచ్చుక్కం చేసింది అని తేల్చాడు ఫ్లెమింగ్. మరి ఈ పెన్సిలిన్ జీవకణాల మీద ఎటువంటి ప్రభావం చూపుతుంది ? వాటికి కూడా అపకారం చేస్తుందా ? చిన్నెలకలు, పీమ కుంచేల్లు, పిర్రపుయ్యాయి వాటి శరీరాలమీద పరిశోధన నిమిత్తం. అచ్చుతంగా ఉన్నాయి పరిశోధన ఫలితాలు. అయితే, పరిశోధనలు ఇంకా ముందుకు సాగకుండా ప్రతిష్టంభన ఏర్పడింది. డబ్బు చాలలేదు.

ఈలోగా హౌర్. డబ్ల్యు. హోవే ఈ బి. చైన్ అనేవాళ్లు లైజోజైమ్ గురించి చేసిన పరిశోధనలు ముగించారు. 1937 లో వారిద్దరూ పెన్సిలిన్ గురించి ఫ్లెమింగ్ వ్రాసిన పత్రాలు చూశారు. పెన్సిలిన్ రసాయనతత్వాన్ని గురించి పరిశోధనలు జరిపారు.జంతువులమీద జయప్రదంగా ప్రయోగించి చూచారు.

మనుష్యులమీద ప్రయోగించడానికి అర్హత పడ్డారు వారిద్దరూ. ఆశలు వదలుకున్న రోగి ఒకడు దొరికాడు. తమ దగ్గర తయారుగా ఉన్న పెనిసిలిన్ అతనికి ఉపయోగించారు. గబగబ ఆ రోగి కోలుకుంటున్నాడు! ఇంతట్లోకి తమ దగ్గర పెనిలిన్ కాస్త అయిపోయింది. అయితేనేం, తమ మందు చాలా శక్తిమంత మైనదని తేలిపోయింది.

1941 లో ప్రపంచ యుద్ధం కారణంగా హోవే బ్రిటన్ నుంచి అమెరికా చేరుకున్నాడు. అమెరికాలో పెద్దఎత్తున పెన్సిలిన్‌ను తయారు చేయించాడు. యుద్ధంలో క్షతగాత్రుల కెందరికో ప్రాణభిక్ష పెట్టింది ఈ పెన్సిలిన్. శాంతి సమయంలో మరెందరు ఉపయోగిస్తున్నారో వేరే చెప్పక్కర్లేదు.

ఆలెగ్జాండరు ఫ్లెమింగ్ పెన్సిలిన్ కను క్కొన్న 17 ఏళ్ళకి నోబుల్ బహుమానం ఇచ్చి గౌరవించారు. 1944 లో బ్రిటిషు వారు ఆతనికి 'సర్' బిరుదా నిచ్చి కృతజ్ఞతలు ఆయనకి చెప్పుకున్నారు. 1955 లో తాను మరణించే వరకూ సూక్ష్మజీవుల పై అనేక పరిశోధనలు చేస్తూనే ఉన్నాడు సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్.

పెనిసిలిన్ కనుక్కొన్నాక, ఫ్లెమింగ్ అడుగుజాడలలో స్ట్రెప్టొమైసిన్, ఆలోమైసిన్, టెట్రామైసిన్ లు కనుక్కొన్నారు. ఈ రోజులలో వీటిని వినినివాళ్ళు లేరు. ఒక్కొక్కటి ఒక్కొక్కరకం సూక్ష్మజీవులను అదుపులో పెడుతుంది. అందువల్లే ఫ్లెమింగ్ అన్నట్లు కొత్త పంథాలు తొక్కే ప్రథమ ప్రయత్నాలలో విశేష ముంది. ఆ ప్రయత్నాలు కాలక్రమేణా మరుగున పడిపోయినా, విజ్ఞానాభివృద్ధికి సత్వర పురోగతికి కారణ మవుతాయి.

నాటకరంగం నాడూ-నేడు

శ్రీ మందపాటి
రామలింగేశ్వరరావు

పురాణ దంపతులగు పార్వతీ పరమేశ్వరులు నాట్యమొనర్చినట్లును, వేదకాలంనాటి నుంచీ నాట్య నాటకాలు వెలసి యున్నట్లును మన పురాణాలవల్ల తెలియవస్తూంది. రమారమి రెండువేల సంవత్సరములక్రిందటినుంచి భాస, కాళిదాస, భవభూతి, శూద్రక, భాణ, క్షేమేంద్ర, బిల్లణాది మహాకవులు రచించిన నాటకములలో కొన్ని ఆశోకుడు, కనిష్కుడు, చంద్రగుప్తుడు,విక్రమాదిత్యుడు, శ్రీహర్షుడు మొదలగు మహాప్రభువుల కాలంలోకూడా జగజ్జేగీయమానంగా వెలుగొందినట్లు కూడ చరిత్రలవల్ల తెలియుచున్నది.

తరువాత కాలక్రమేణా సంస్కృత నాటకాలు మరుగునపడి ప్రజాదృష్టికి దూరమై కొన్ని శతాబ్దాలనుంచి వీధినాటకాలు, తోలుబొమ్మలాటలు యక్షగానాలు, బుర్రకథలు, ప్రహసనాలు, గుడ్డాలు మొదలైన జానపదప్రదర్శనాలు జనాకర్షకమైనవి యుండినట్లు తెలుస్తూవుంది. రాను రాను వీటి విశిష్టతకూడా తగ్గుతూ వచ్చినప్పటికీ ఇవి యింకా అక్కడక్కడ అపురూపంగా కనపడుతూనే వున్నాయి. పగటి భాగవతుల వేషాలను యిప్పటికీ అప్పుడప్పుడు మనం చూస్తూనే వున్నాం.

పూనా సాంగ్లీకంపెనీ

ఆతరువాత బొంబాయి,కలకత్తానగరాలలో ఉర్దూ, గుజరాతి, మరాటి, బెంగాలి భాషల్లో నాటక ప్రదర్శనాలు ప్రారంభమైనాయి. సుమారు ఒక శతాబ్దన్నర క్రితం పూనా సాంగ్లీ కంపెనీవారు మదరాసు రాష్ట్రంలో పర్యటిస్తూ అనేక పౌరాణిక, చారిత్రక నాటకాలు ప్రదర్శించారు. ఆపేదవ పీతారాంజోషి గారి ఆల్ టెనల్ హిందూ డ్రమెటిక్ కంపెనీ అనే ధార్వాడ నాటక సమాజమున్నూ,బాలీవాలా గారి పార్శీ కంపెనీయున్నూ జంబుఖండీ నాటక కంపెనీవారున్నూ హూణాకం 19 వ శతాబ్దం చరమపాదంలో అనేకసార్లు ఉత్తర సర్కారు జిల్లాలలో పర్యటించి ప్రసిద్ధవ్యక్తులతో నాటకాలాడినప్పుడు వారి నాటకకళా కౌశలానికి ప్రేక్షకులు ముగ్ధులై, రసతన్మయులైన ఫలితంగా ఆంధ్రదేశంలో ఆధునిక నాటకాభిరుచి అంకురించినట్లు కళాభిజ్ఞులైన పెద్దలుచెపుతారు.

రాజమహేంద్రవరం, కాకినాడ, నరసాపురం విజయనగరం, విశాఖపట్టణం, గుంటూరు నెల్లూరు, బందరు మున్నగు పట్టణాలలో ఆంధ్ర నాటక రంగములు ఆవిర్భవించుటకు పూనాసంఘం యీప్రాంతాలకు వచ్చి మహారాష్ట్ర భాషలో పురాణ, చారిత్రక నాటకములు ప్రదర్శించిన బలవంతరావుగారి పూనా సాంగ్లీ కంపెనీవారి మనోహర ప్రదర్శనములే మార్గదర్శకములు. యథార్థరూపములతో విలసిల్లు ఉద్యానవనములు, వాద్యములు, రథములు తిగెలపై ఆకాశమునుంచి భూమికి మొదలైన అశ్వమేధానికు పొవుట, కత్తి తో పాము చేయుయుద్ధనము చేయుచున్నుగు లైన కొందరు క్రీమంతులుజమీందారులైన వారు నాటక కళోద్ధరణమే తమముఖ్యశయముగా లక్ష్య ద్రవ్యం కర్చుపెట్టి నాటకశాలలను, సమాజాలను యేర్పరచి వివిధ ప్రదేశాల నుంచి సుప్రసిద్ధ నటులను రప్పించి వాళ్ళకు నెలజీతములిచ్చు పద్ధతిమీద పోంచి నాటక ప్రదర్శనాలను అమోఘంగా జరిపారు. ఈ అనుకూల వాతావరణం ఆసరాగా పెక్కుమంది నటులు జీవనోపాధి కల్పించుకొన్నారు.

ఆనాటి నాటక ప్రదర్శనాలకు టిక్కెట్లు దొరకటం కూడా చాలా దుర్లభంగా వుండేది. కొందరు ధనవంతులు రెలిగ్రాం మనియార్డరుద్వారా టిక్కెట్లు రిజర్వు చేయించుకుని సూరుచెట్టుపై దూరంనుంచి కూడా నాటకాలు చూడటానికి వచ్చేవారు ఆ రోజులలో.

ఆనాటి ఆంధ్ర నాటక రంగపు నడక అత్యున్నత స్థాయిలో కొంతకాలం నడిచింది. కొందరు నటులు దుర్వ్యవసనాలకు లోనై పెడత్రోవలు పట్టారు.

రాను రాను నటకలోకంలోని వ్యక్తుల బుద్ధులూ సుద్దులూ, రుచులూ పచులూ మారిపోయి కళ అడ్డంగా తిరిగింది. ఆ శ్రీమంతులు స్థితిగతులు చిక్కుల్లో పడి తలక్రిందులయ్యేసరికి వారి నాటక సంస్థలు నామమాత్రాన శిష్టాలయినాయి. ఒక దక్కా వేరుపురుగు తొలుస్తూ వుంటే యీ వృక్షంమాత్రం పెద్దదవుతుంది.

జమీందారులవల్ల పోషింపబడిన నటులు చెట్టుకొకటు, గుట్టుకొకరై బ్రతుకు తెరువు కోసం ప్రాకులాడవలసి వచ్చింది. నటుల నడక సూత్రం తెగిన గాలిపటమైంది. ఎవరితోవ వారిదైంది.

కాంట్రాక్టు నాటకాలు

ఇట్టి క్లిష్టపరిస్థితులలో ఏ దారితోచక కొట్టుకుంటున్న నటలోకానికి ఆశాజ్యోతిగా మరలొక కొత్తదారి కన్పించింది. అదే కాంట్రాక్టుమీద నాటకాలు ఆడించే పద్ధతి— అంటే కిరాయి పద్ధతి అన్నమాట — అనగా కొంతమంది కాంట్రాక్టర్లుగా బయలుదేరి వ్యాపార పరంగా కేవలం ధనార్జనే దృష్టిలో పెట్టుకొని, నాటక సమాజం వారిని, నటులను కలుసుకొని నాటకం ప్రదర్శించినందుకు యింత మొత్తమని కాళీ, నిడివిదీగా రంగస్థలం మీద నాకున్న విలువనుబట్టి, వారు ధరించే వేషాన్నిబట్టి యింతకిరాయి [కిరాయి] అనిగాని మాట్లాడుకొని వారిచే ఒప్పించుకొని నాటక ప్రదర్శనం పూర్తి అయ్యేవరకు నటులు తమ చెప్పుచేతలలో వుండేలాగున కిరాయి యోరచూపేవజుర్పుకోవటం పరిపాటి అయింది. నాటక కళోద్ధారకులైన శ్రీమంతులనడగిన జమీందారులు కారణాంతరములవల్ల చితికి పోయినందున కడుపులో పుట్టల్ల కదలకుండా వెల వేసినముల్లెపై పోషింపబడుతున్న నటలోకం జీవనోపాధికి మార్గాంతరంలేక కిరాయి ఏర్పాటులకు దాసులై కాంట్రాక్టర్ల చేతులలో కీలుబొమ్మలు కావలసి వచ్చిన దుర్గతి సంప్రాప్తమైంది.

ఈ ఏర్పాటు ప్రకారం నాటకాన్ని ప్రదర్శనలు కొంతకాలంపాటు కిరాయికంగా నడిచినా రాను రాను యీ నటులలో కొంత శాతానికి ప్రదర్శనాలపట్ల ప్రేమం [illegible] ప్రారంభం. ఈ విధంగా కొనసాగుతూనికి ఆసక్తి సడలింది. ప్రదర్శనాలు ప్రారంభించి ప్రధానాశయంగాపెట్టుకొన్నకాంట్రాక్టర్లకు నటులకు మధ్య బేధాభిప్రాయాలు యేర్పడి ఒకరి నొకరు నమ్మజాలకపోవుటచే నాటక ప్రదర్శనం రసాత్మకంగా, కళాత్మకంగా బాగుండాలనే భావం, ఆసక్తి యిరువురికు నుగ్గయ్యైనందువల్ల, నాటక కళా సాంప్రదాయానికి గొడ్డలిపెట్టయింది. చివరకు ఏ నాటక ప్రదర్శనం చూచినా కుక్కలు చించిన విస్తరైంది.

ఇట్టి విపరీత విషమ పరిస్థితుల ప్రభావం వల్ల అసలు నాటకాలు చూడ్డామనే ఆకాంక్ష, మనస్సులను రంజింపచేసే మంచి నాటకం నేటికీ చూడామనే తృప్తి — ప్రేక్షకులలో నానాటికీ సన్నగిలిపోయింది. ఎవ్వరిని పలకరించినా ఆ! మరే! వెనుకటి నాటకాలలో ఆడే హాళ్ళన్నారుగదయ్యా! అని అనేవాళ్ళు. కారణం? వెనుకటివారు సమాజ నియమాలు, కట్టుబాట్లు, క్రమశిక్షణ, సమష్టి సాధన, సాహిత్య పరిజ్ఞానం, అభినయ పద్ధతులు పాత్రౌచిత్యం, నిర్ణీత వేళకు నాటక ప్రారంభం ఆచార్యునియెడ గౌరవం మున్నగువిషయాలకు ఎంతో ప్రాముఖ్యం యిచ్చేవారు.

ఇక కిరాయి నాటకాల్లో పై నియమ